# నేటి ప్రస్థానం

తెలుగు దిన పత్రిక

APTEL/2013/54506



రిపోర్టర్స్ కావలెను

నిజాలు నిర్భయంగా రాసే సత్తా ఉండి.. ఎలాంటి భయం.. పక్షపాతం అన్నది లేకుండా ఉన్నది ఉన్నట్లు రాయగలిగే రిపోర్టర్లు కావలెను. మీలో ఈ సత్తా ఉంటే కింది నెంబర్లకు రెజ్యూమో పంపండి.

95150 34555
84979 20544



ఎడిటర్: ఐతగోని రాఘవేంద్ర | మంగళవారం, 15 ఏప్రిల్ 2025 | సంపుటి: 12 | సంచిక: 33 | పేజీలు: 4 | వెల:10/-




## అంబేద్కర్‌కు ఘన నివాళి

**శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి**

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



## అప్పు కట్టలేదని ఇంటి ఎదుట పొయ్యి పెట్టిన బ్యాంక్ అధికారులు



**నేటి ప్రస్థానం, జనగామ:** బ్యాంకులో తీసుకున్న రుణం చెల్లించలేదని తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు ఓ మహిళ ఇంటి ముందు పొయ్యిపెట్టి వంటావార్పు చేశారు. జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం పెదతండాలో జరిగిందీ ఘటన. తండాకు చెందిన గుగులోతు లక్ష్మి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మహిళా సంఘంలో రుణం తీసుకొని రూ.61 వేలు అప్పు పడింది. దీంతో రుణం చెల్లించాలని ఒత్తిడి తెచ్చిన అధికారులు లక్ష్మి ఇంటి ముందు పొయ్యి పెట్టి వంటావార్పు చేశారు. కోట్లు కొల్లగొడుతున్న బడాబాబులు విదేశాలకు పారిపోయి జల్సాగా తిరుగుతుంటే ఏమీ చేయలేని బ్యాంకు అధికారులు కూటికి తిప్పలు పడుతున్న పేదవారిని ఇబ్బంది పెట్టడం దారుణమని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.

## కారు లాక్ కావడంతో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి




**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** కారు డోర్ లాక్ కావడంతో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పామేన గ్రామానికి చెందిన కావలి వెంకటేష్, జ్యోతి దంపతుల కుమార్తె తన్మయి శ్రీ(5), షాబాద్ మండలం సీతారాం పూర్ గ్రామానికి చెందిన మహేందర్ ఉమారాణి దంపతుల కుమార్తె అభినయ శ్రీ (4) తన మామయ్య తెలుగు రాంబాబు పెళ్లి నిమిత్తం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామానికి వెళ్లారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఇంటి ఎదుట పార్క్ చేసిన రాంబాబు కారులోకి ఎక్కారు. బంధువులు, కుటుంబ సభ్యులు ఇది గమనించ లేదు. బయట ఎక్కడో ఆడుకుంటున్నారని భావించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కారులో చూడగా చిన్నారులు ఇద్దరు స్పృహ తప్పి పడి ఉన్నారు. లాక్ తీసిన కుటుంబ సభ్యులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్నారులు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో వారి తల్లితండ్రుల రోదనలతో ఆసుపత్రి ప్రాగణం దద్దరిల్లింది.

## ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్ విడుదల




02


హెచ్‌ఐవీ.. ఒకప్పుడు ప్రపంచాన్ని వణికిం చిన హెచ్‌ఐవీ కేసులు ఆ తర్వాత తగ్గుముఖం పట్టినప్పటికీ మళ్లీ విజృం భిస్తున్నాయి. క్షణికావేశంలో ఈ వ్యాధి బారిన పడు తున్న వారు జీవితాంతం సమాజంలో కలవలేక ఒంటరిగా మగ్గిపోతున్నారు. అంట రాని వారిగా మిగిలిపోయి వివక్షకు గురవుతు న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసు కుంటున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రావ డం లేదు. కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించిన గణాంకాలు మరింత కలవరపెడు తున్నాయి. హెచ్‌ఐవీ కేసుల్లో ప్రపంచంలోనే మనదేశం మూడో స్థానంలో ఉంటే.. తెలంగాణ ఐదో స్థానంలో ఉంది. మరీ ముఖ్యంగా అభం శుభం తెలియని బాలబాలికలు ఈ వ్యాధి బారి నపడు తుండటం ఆందోళన కలిగిస్తోంది.

- నేటి ప్రస్థానం, హైదరాబాద్




# చాపకింద నీరులా హెచ్‌ఐవీ

## హెచ్‌ఐవీ కేసుల్లో ప్రపంచంలోనే మూడో స్థానంలో భారత్

- మన దేశంలో దక్షిణాది రాష్ట్రాల వాటా 56 శాతం
- ఐదో స్థానంలో తెలంగాణ, రెండో స్థానంలో ఏపీ
- పురుషుల కంటే మహిళా బాధితులే అత్యధికం
- తెలంగాణలో 4,278 బాలబాలికలకు హెచ్‌ఐవీ




వివరాలు 3 పేజీలో..

# నేడు సీఎల్పీ భేటీ

## ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 14:** ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.

# అంబేద్కర్ అందరి వాడు

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ కోరారు. హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవను కొనియాడారు. సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన ఘనత డాక్టర్ అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. అంబేద్కర్ కొందరి వారు కాదని అందరివారని తెలిపారు. భారతదేశ ఔన్నత్యానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.

# ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** సామాజిక న్యాయంలో భాగంగా అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, పోరిక బలరాం నాయక్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# భూభారతి పోర్టల్‌ను ప్రారంభించిన రేవంత్‌రెడ్డి

## ప్రయోగాత్మకంగా 4 మండలాల్లో అమలు

## జూన్ 2 నాటికి తెలంగాణ వ్యాప్తంగా అమలు

## ధరణిని పక్కన పడేశాం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'భూభారతి' పోర్టల్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. 'భూభారతి' పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టి ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి, అవసరమైతే తగిన మార్పులు చేయనుంది. ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి పోర్టల్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారు. పోర్టల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని అన్నారు. అందుకే దానిని పక్కన పెట్టేశామని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను దొరలకు, భూస్వాములకు అనుకూలంగా రూపొందించారని విమర్శించారు. ధరణి అరాచకాల ఫలితం గత అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిందని మంత్రి అన్నారు. తాము ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడేలా భూభారతిని తీసుకువచ్చామని వెల్లడించారు. కలెక్టర్ వద్ద ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశామని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లోని భూ చట్టాలను అధ్యయనం చేసి ఉత్తమ చట్టం రూపొందించినట్లు మంత్రి వివరించారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

**నేటి ప్రస్థానం, రంగారెడ్డి జిల్లా:** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట పరిధిలోని వివిధ గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి కొనసాగిన ఈ కార్యక్రమాలు దేశ నిర్మాణంలో అంబేద్కర్ పాత్రను గుర్తు చేస్తూ ప్రజల్లో పెద్దఎత్తున చైతన్యం నింపాయి. ఈ వేడుకల్లో మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ రాజ్యాంగ పీఠిక చదివించి వినిపించి, అక్కడికి హాజరైన ప్రజలతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ వారి సేవలను గుర్తించారు. సామాజిక సమానత్వం, విద్యా హక్కు, శోషిత వర్గాల అభివృద్ధిపై అంబేద్కర్ కలలు కన్నారని నర్సయ్య గౌడ్ తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా ఆచరించాలని, సమాజంలో చైతన్యం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సిద్ధాంతాలే ఈ సమాజాన్ని ముందుకు నడిపే మార్గదర్శకాలు కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధ్యక్షులు సాధు శ్రీనివాస్ ,అర్జున్ రెడ్డి, కౌన్సిలర్ మద్ది శ్రీధర్, బాలరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





# ఆర్జీకేలో ఘనంగా అంబేద్కర్ జయంతి

## పాల్గొన్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి.

**కీసర, ఏప్రిల్ 14 (నేటి ప్రస్థానం):** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.జి.కే కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,రామారావు, సంజీవరెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రసాద్ గౌడ్,సీనియర్ నాయకులు గుజ్జాక నర్మద పరుశురాం,మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి



**నేటి ప్రస్థానం, జనగామ:** జిల్లాలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వరంగల్ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఎరుపు రంగు కియా కారు ముందు వెళుతున్న లారీని అతి వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలో ప్రమాదం జరిగి 50 రోజులు పైగా గడిచింది. సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బందికి ఆక్సిజన్ సరఫరా చేయడానికి వెంటిలేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఐదు ఎస్కలేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. తవ్విన మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తరలిస్తున్నారు. సొరంగం వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, సహాయక బృందాలు నిర్విరామంగా సేవలు అందిస్తూ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాయని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. సొరంగం లోపలి నుంచి మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. డీ-వాటరింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతోందని అన్నారు. సహాయక బృందాల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.



# కంచ గచ్చిబౌలి భూములపై అసత్య ప్రచారం




**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ 400 ఎకరాల భూముల విషయంలో అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఫేక్ వీడియోలను సృష్టించి అసత్య ప్రచారం చేశారని తెలిపారు. ఏఐ వీడియోలు సృష్టించిన వారిపై హైకోర్టులో కేసు వేయడంతో వాటిని తొలగించారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ హర్యానా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలిసీ తెలియని సమాచారంతో ఆయన మాట్లాడటం సరికాదని హితవు పలికారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రధాని తన కార్యాలయం ద్వారా తెలుసుకున్న తర్వాత మాట్లాడాలని సూచించారు. సన్న బియ్యం, భూభారతి వంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తాను బీసీ అని చెప్పుకునే మోదీ బీసీ కులగణనపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు.



# అడవులపై బుల్డోజర్లు పంపుతున్న కాంగ్రెస్

## కంచగచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ ఫైర్

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. హర్యానాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉందని విమర్శించారు. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. మోదీ సోమవారం హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.

# చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు



**నేటి ప్రస్థానం, నల్గొండ:** బీజేపీ నాయకుడు చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేశారు. నల్గొండ పోలీసులు ఆయనను విచారణకు పిలిచే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో స్థానిక బీజేపీ నేతలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో చికోటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. చికోటి ప్రవీణ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేయడంపై స్థానిక బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


# పార్క్ హయత్‌లో అగ్నిప్రమాదం

## హెూటల్‌ను ఖాళీ చేసిన సన్‌రైజర్స్ జట్టు

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** బంజారాహిల్స్ రోడ్ నంబర్-2లోని పార్క్ హయత్ హెూటల్లో సోమవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ స్టార్ హెూటల్ మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దాంతో హెూటల్ స్టాఫ్, గెస్టులు ఆందోళనకు గురయ్యారు. భారీగా ఎగసిపడిన మంటల కారణంగా దట్టమైన పొగలు కమ్మేశాయి. అప్రమత్తమైన హెూటల్ యాజమాన్యం వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించింది. వారి సమాచారంతో ప్రమాదస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పివేశారు. కాగా, ఈ ప్రమాద సమయంలో సన్‌రైజర్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ప్లేయర్లు ఆరో అంతస్తులో ఉన్నారు. వెంటనే ఆటగాళ్లు, వారి కుటుంబసభ్యులు, సపోర్ట్ స్టాఫ్ అక్కడి నుంచి బస్సులో వెళ్లిపోయారు. ఈ ఐపీఎల్ సీజన్ కోసం గత కొన్నిరోజులుగా సన్‌రైజర్స్ ఆటగాళ్లతో పాటు జట్టు మేనేజ్‌మెంట్ ఇక్కడే బస చేస్తున్నారు. ఈ ఘటనతో వారు వెంటనే హెూటల్ ఖాళీ చేసి వెళ్లిపోయారు.



# చాపకింద నీరులా హెచ్ఐవీ




## హెచ్ఐవీ కేసుల్లో ప్రపంచంలోనే మూడో స్థానంలో భారత్

**మన దేశంలో దక్షిణాది రాష్ట్రాల వాటా 56 శాతం**

**ఐదో స్థానంలో తెలంగాణ, రెండో స్థానంలో ఏపీ**

**పురుషుల కంటే మహిళా బాధితులే అత్యధికం**

**తెలంగాణలో 4,278 బాలబాలికలకు హెచ్ఐవీ**




**కొన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న హెఐవీ కేసులు దేశంలో మళ్లీ పెరుగుతున్నాయి. నివారణ తప్ప చికిత్స లేని ఈ వ్యాధి దేశంలో మళ్లీ చాపకింద నీరులా విస్తరిస్తోంది. మరీ ముఖ్యంగా దక్షిణాదిలో హెచ్ఐవీ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా 18,36,983 మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారు. వీరిలో ఎక్కువమంది దక్షిణాదివారే కావడం గమనార్హం. ఒక్క దక్షిణాది రాష్ట్రాల్లోనే 56 శాతం మంది అంటే 10,22,809 మంది హెచ్ఐవీ రోగులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాష్ట్రాల్లో కలిపి 3.53 లక్షల మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారు. కేసుల పరంగా చూసుకుంటే తెలంగాణ ఐదో స్థానంలో ఉండగా, ఏపీ రెండో స్థానంలో ఉంది. కేంద్ర గణాంకాలు, ప్రణాళిక మంత్రిత్వశాఖ తాజాగా ఈ గణాంకాలను విడుదల చేసింది.**

- నేటి ప్రస్థానం, హైదరాబాద్:

### మహిళలే అత్యధికం

తెలుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ బాధితుల్లో మహిళలే ఎక్కువగా ఉండటం విషాదం. తెలంగాణలో మొత్తం 1.31 లక్షల మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారు. వారిలో 60,640 మంది పురుషులు కాగా, 69,940 మంది మహిళలు ఉన్నారు. 780 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఏపీలో మొత్తం 2.22 లక్షల మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారు. వీరిలో పురుషుల వాటా 98,432 కాగా, 1,23,103 మంది మహిళలు, 810 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక, హెచ్ఐవీ కేసుల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. అక్కడ 3,18,492 మంది హెచ్ఐవీ రోగులున్నారు. 2.01 లక్షల కేసులతో కర్ణాటక మూడో స్థానంలో ఉంది. తమిళనాడులో 1.37 లక్షల మంది, యూపీలో 1.23 లక్షల మంది హెచ్ఐవీ బాధితులున్నారు.

### బాలబాలికలు కూడా..

హెచ్ఐవీ బాధితుల్లో బాలబాలికలు కూడా ఉండటం మరో విషాదం. దేశంలోని హెచ్ఐవీ బాధితుల్లో 9.06 లక్షల మంది పురుషులు కాగా, 8.4 లక్షల మంది మహిళలు ఉన్నారు. ఇక, టీనేజర్లలో 46,925 మంది బాలురు ఉంటే, 36,452 మంది బాలికలు హెచ్ఐవీకి చికిత్స తీసుకుంటున్నారు. తెలంగాణలో 4,278 బాలబాలికలు, ఏపీలో 7,890 మంది బాలబాలికలు హెచ్ఐవీ బారినపడ్డారు.

### మూడో స్థానంలో భారత్

2024 గణాంకాల ప్రకారం హెచ్ఐవీ బాధిత దేశాల్లో దక్షిణాఫ్రికా టాప్ ప్లేస్‌లో ఉంది. అక్కడ దాదాపు 70.5 లక్షల మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారు. 20.4 లక్షల మంది ఎయిడ్స్ రోగులతో భారత్ మూడో స్థానంలో ఉండటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. అయితే, 2010తో పోలిస్తే కేసుల సంఖ్య 44 శాతం తగ్గడం కొంత ఊరటనిచ్చే అంశం. ఈ జాబితాలో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్న దేశాల్లో మొజాంబిక్, నైజీరియా, టాంజానియా, జింబాబ్వే వంటి ఆఫ్రికా దేశాలే ఉండటం గమనార్హం. అయితే, గత దశాబ్ద కాలంతో పోలిస్తే ఈ దేశాల్లో హెచ్ఐవీ విస్తరణ కొంతమేర కొంత తగ్గింది. రష్యాలోనూ ఇటీవల క్రమంగా కేసులు పెరుగుతున్నాయి. అమెరికాలోనూ హెచ్ఐవీ కేసులు ఉన్నప్పటికీ అక్కడ నాణ్యమైన చికిత్స అందుబాటులో ఉంది. ప్రపంచంలో ఒక్కటంటే ఒక్క దేశం కూడా హెచ్ఐవీ రహిత దేశం లేకపోవడం గమనార్హం.



### ఫుల్‌స్టాప్ పెట్టేదెలా?

హెచ్ఐవీకి పూర్తిస్థాయిలో చికిత్స అందుబాటులో లేదు. కాకపోతే వ్యాధి మరింత ముదరకుండా చికిత్స అందుబాటులో ఉంది. హెచ్ఐవీకి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోంది. నాణ్యమైన యాంటీ రిట్రో వైరల్ థెరపీ (ఏఆర్‌టీ) అందుబాటులో ఉంది. ఇది హెచ్ఐవీని పూర్తిగా నయం చేయలేదు కానీ, బాధితుల జీవన ప్రమాణాన్ని ఇది మెరుగుపరచగలదు. దేశలోని 725 ఏఆర్‌టీ సెంటర్ల ద్వారా 16 లక్షలమంది ఎయిడ్స్ రోగులు చికిత్స పొందుతున్నారు.

### నివారణే మార్గం

హెచ్ఐవీని తగ్గించే చికిత్స లేదు కాబట్టి నివారణ ఒక్కటే దీనికి అసలు మందు. అవగాహన, రక్షిత లైంగిక చర్య, రక్త పరీక్షలు, తగిన వైద్యం అత్యంత అవసరం. గర్భిణులకు హెచ్ఐవీ, సిఫిలిస్ వంటి పరీక్షలు నిర్వహించడం, అవగాహన కార్యక్రమాలతో దీనికి చెక్ పెట్టవచ్చు. రెడ్ రిబ్బన్ క్లబ్‌ల వంటివి తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. హెచ్ఐవీ బాధితుల హక్కులను పరిరక్షించేందుకు, వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపేందుకు భారత్ చురుగ్గా పనిచేస్తోంది. ఎయిడ్స్‌పై పోరాటానికి ఉపయోగపడే యాంటీ రిట్రోవైరల్ థెరపీ మందులను ప్రపంచ దేశాలకు ఎగమతి చేస్తున్న దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం.








నేటి ప్రస్థానం
తెలుగు దిన పత్రిక
APTEL/2013/54506
హైదరాబాద్
హైదరాబాద్
మంగళవారం
15.04.2025


# గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు



**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గోల్కొండ నీలం వజ్రం వేలం

- జెనీవా వేదికగా వచ్చే నెల 14న వేలంపాట



**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** అలనాటి విలువైన అరుదైన గోల్కొండ నీలం వజ్రం ఇక వేలానికి రానుంది. గతంలో ఈ వజ్రానికి ఇండోర్, బరోడా మహారాజులు యజమానులుగా ఉండేవారు. వచ్చే నెల 14వ తేదీన జరిగే క్రిస్టి వజ్రాల వేలం పాటలో ,ఈ వజ్రం దాదాపుగా రూ 300 కోట్ల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. జెనీవాలో జరిగే ఈ వేలంలో ప్రముఖ వజ్రాల వ్యాపారులు పాల్గొంటారు. ఓ నాజూకైన ఉంగరంలో పొదిగి ఉండే ఈ వజ్రం ధర మొత్తం మీద రూ 430 కోట్ల వరకూ పలుకుతుందని విశ్లేషిస్తున్నారు. 23.24 క్యారెట్ల బరువుతో ఉండే ఈ వజ్ర ఖచిత ఉంగరాన్ని ప్రఖ్యాత జువెలర్ సంస్థ జార్ తయారు చేసింది. ఉనికి తగ్గట్లుగానే రాజరికపు కళ, అసాధారణ వైవిధ్యపు రంగు , అనితర సాధ్యపు పరిణామంతో ఈ వజ్రం ఉంటు-ంది. ప్రపంచంలోనే ఇది అత్యంత అరుదైన వజ్రరాజం అని క్రిస్టి ఇంటర్నేషనల్ సంస్థ అధినేత రాహుల్ కడాకియా తెలిపారు. వేలానికి అందరిని ఆహ్వానించారు.



# చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

**సూర్యాపేట సన్నాహక సభలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

**నేటి ప్రస్థానం, సూర్యాపేట:** చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా ఫించన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్టాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అటువంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఎప్పటి-కై-నా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మైత్రి కన్సల్టేషన్ ఆధ్వర్యంలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు

**రెండువేల మందికి మజ్జిగ పంపిణీ**



**కూకట్‌పల్లి, నేటి ప్రస్థానం :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఉషాముళ్ళ పూడి కమాన్, అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మైత్రి కన్సల్టేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మైత్రి కన్సల్టేషన్ ఆధ్వర్యంలో రెండు వేల మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకుడు గుర్రం రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల తోపాటు అగ్రవర్ణ పేదలకు సైతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే అన్నారు. పి.ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగను పంపిణీ చేసిన మైత్రి కన్సల్టేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నజీర్ భాయ్, రాహుల్ ప్రదీప్, మహేష్ కుమార్, అర్జున్, సభ్యులు, కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

# ట్యాంక్‌బండ్ వరకు బీజేపీ బైక్ ర్యాలీ



**నేటి ప్రస్థానం, హైదరాబాద్::** అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బీజేపీ బైకు ర్యాలీ నిర్వహించింది. బైకు ర్యాలీలో బిజెపి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ మే-రకు ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ పేరిట రాజ్యాంగాన్ని కాంగ్రెస్ హత్య చేసిందని ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచేలా రాహుల్ గాంధీ వ్యవహరించారని మండిపడ్డారు. ఒడిదుడుకులు ఎదుర్కొన్నా రాజ్యాంగం నిలబడిందంటే అంబేద్కర్ గొప్పదనమేనని కిషన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ నెట్ వర్క్ పేరుతో 5 ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచేలా చేసిన ఘనత ప్రధాని మోదీదే అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్‌డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసిన

# తొలి రాష్ట్రం తెలంగాణ

**మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి**



**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశామని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. తమ ప్రభుత్వం వచ్చాకే వర్గీకరణ పూర్తైందని అన్నారు. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిష్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ- రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# కంచ గచ్చిబౌలి భూముల వివాదం

**సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు**

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.